18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
28 మార్చి 2025 | శుక్రవారం | పేజీలు : 10

# రూ. 5.80 కోట్ల నష్టపరిహారం చెక్కులు అందజేత

## • హకీంపేట్ రైతులకు అందజేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్


వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 27)ః ప్రభుత్వం అందజేస్తున్న నష్టపరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన పట్టా భూమి కలిగిన రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమ్మతి తెలిపిన రైతులకు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్‌లతో కలిసి నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...

మిగతా 3లో


చెక్కులను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

# సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

## • కార్యదర్శి లోకేష్ కుమార్ • మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గౌతం






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( మార్చి 27)ః సెర్ఫ్ సంస్థ లక్ష్యాల సాధన కోసం అన్ని జిల్లాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు. గురువారం ఆయన సెర్ఫ్ సీఈఓ డి. దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్య పెంపు**

యాసంగి మార్కెటింగ్ సీజన్‌లో ఐకేపి ద్వారా కొనుగోలు కేంద్రాల సంఖ్యను 33 శాతం నుండి 50 శాతానికి పెంచాలని సీఎం నిర్ణయించినట్లు కార్యదర్శి తెలిపారు. అవసరమైతే కొత్త కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయాలన్నారు.

**వసతుల కల్పన, శిక్షణ అవసరం**

కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం మాపక యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ మిషన్లు వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకు శిక్షణనూ అందించాలన్నారు.

**పెన్షన్ సమస్యలపై సత్వర చర్యలు**

వృద్ధాప్య పింఛన్ పొందుతున్న

మిగతా 2లో




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సెర్ప్ సీఈఓ దివ్య, పాల్గొన్న జిల్లా అధికారులు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెంచాలి

## పారదర్శకంగా ధాన్య కొనుగోలు నిర్వహించాలి సెర్ప్ సీఈఓ దివ్య

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 27)ః ధాన్యం కొనుగోలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, పెట్రోల్ బంకుల నిర్వహణ తదితర కార్యక్రమాల వల్ల స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి సెర్ఫ్ సీఈఓ దివ్య తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓ,సెర్ఫ్ అధికారులతో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐ కె పి ద్వారా రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత పెంచాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్ లో ఉన్న కమిషన్ ను సమీక్షించాలని, కమిషన్ మొత్తాన్ని 10 శాతం జిల్లా సమాఖ్యలు, 90 శాతం గ్రామ సమస్యలకు వెళ్లే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగుల సమీకరణ చేయాలని, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మహిళ సంఘాల ద్వారా గోడౌన్లతో పాటు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి ఆలోచిస్తున్నందున ధాన్యం కొనుగోలులో స్వయం సహాయక మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు. యుడిఐడి నంబర్లు, సదరం క్యాంపుల నిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలని, సదరం క్యాంపుల నిర్వహణకు ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపించాలని, సదరం క్యాంపులు డేటా ను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు మంచి డేటా ఎంట్రీ ఆపరేటర్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరం క్యాంపుల లో మౌలిక సదుపాయాలతో పాటు, పౌర సదుపాయాలను పెంచాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి చనిపోయిన వారి పేర్లను

మిగతా 3లో

## అల్మాస్ గూడ బోయపల్లి ఎంక్లేవ్‌లో


# హైడ్రా హల్ చల్...

## • హైడ్రా వస్తుందని ముందే హెచ్చరించిన స్థానిక ఎమ్మెల్యే • ప్రొటెక్షన్ కావాలని హైడ్రా ముందే చెప్పిన రానీ మీర్పేట్ పోలీసులు... • పార్క్ స్థలంలో హైడ్రాధికారులు ప్రభుత్వ సూచిక బోర్డును ఏర్పాటు • సీఎం చిత్రపటానికి, హైడ్రా కమిషనర్ చిత్రపటానికి పాలాభిషేకం


సీఎం హైడ్రా కమిషనర్‌కు పాలభిషేకం.

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 27): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ బోయపల్లి ఎంక్లేవ్ లో హైడ్రా అధికారులు హల్ చల్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ అల్మాస్గూడ బోయపల్లి ఎన్మేవ్ లో ఉదయమే సుమారు 150 మంది హైడ్రా సిబ్బందితో వచ్చి రోడ్లు పార్కులు ఆక్రమించి కట్టిన నిర్మాణాలను హైడ్రాధికారులు కూల్చివేతల నేపథ్యంలో తీవ్ర ఉద్రేకత పరిస్థితులు నెలకొన్నాయి. మూడు 25 ఫీట్ల రోడ్లకు అడ్డంగా వేసిన ఫెన్సింగ్, క్రికెట్ నెట్ గ్రౌండ్, పార్క్ స్థలంలో వెలిసిన కట్టడాలను జెసిబి సహయంతో కూల్చివేసి క్రీడా ప్రదేశాలను తొలగించారు. దీనితో ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. మా అగ్రికల్చర్ ల్యాండ్‌లో మీకేమి అధికారుల ఉన్నాయంటూ,

మిగతా 2లో







## ఇళ్ల స్థలాలు చూపించాలని ఆర్డీవో ఆఫీస్‌లో

# లబ్ధిదారుల బైఠాయింపు


ఆర్డీఓ కార్యాలయంలో బైఠాయించిన లబ్దిదారులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 27): సర్టిఫికెట్లు ఇచ్చి ఇళ్ల స్థలాలు చూపించలేదని లబ్ధిదారులు గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయంలో బైఠాయించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాలరాజు మాట్లాడుతూ... గత 2023 సంవత్సరంలో 107 సర్వే నెంబర్లు 320 మందికి 788 సర్వే నెంబర్లు 183 మందికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారని కానీ ఇంతవరకు ఇంటి జాగా చూపించలేదని 788 సర్వే నంబర్లు 2007 సంవత్సరంలో ఇచ్చిన సర్టిఫికెట్లకు ఇప్పటివరకు అధికారులు ఆర్డిఓ అధికారులు ముగ్గురు మారారని ఎమ్మార్వో స్థాయి అధికారులు ఆరుగురు మారారు కానీ ఇంతవరకు పేదలకు ఇంటి స్థలం చూపించలేకపోయారని అన్నారు. 2023 సంవత్సరంలో ఎన్నికల కంటే ముందు సబితా ఇంద్రా రెడ్డి 127 సర్వే నెంబర్లు 330 మందికి కొత్తగా సర్టిఫికెట్ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్, కుమార్, జి. శ్రీశైలం, నరసింహ, చందు, ఎస్. కృష్ణ, సిపిఎం నాయకులు అంజయ్య, గండు మహేందర్, సిఐటియు నాయకులు సత్యనారాయణ, లబ్ధిదారులు జంగమ్మ అందాలు లక్ష్మమ్మ అంజమ్మ ఇందిరమ్మ రఘు బాయ్ షాహినా బేగం రాదా తదితరులు పాల్గొన్నారు. రామోజీ ఫిలిం సిటీలో రామోజీరావు ఆక్రమించుకున్న భూములలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదల ఇండ్ల స్థలాల సర్టిఫికెట్ల

మిగతా 2లో

# కాంగ్రెస్ ఎస్సీసెల్ వినతితోనే ప్రభుత్వం రాజీవ్ యువ వికాసానికి సవరణ

- గత ప్రభుత్వహాయంలో కొత్త రేషన్‌కార్డుల జారీలేక వేలాది కుటుంబాలు అవస్థల్లో ఉన్నారు
- రేషన్‌కార్డు లేక రాజీవ్‌యువ వికాసానికి అర్హులైన పేదలు అరత్వ కోల్పోతారని కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా ఎస్సీ కమీషన్ చైర్మన్ విన్నపించాం
- ఎస్సీ కమీషన్ చైర్మన్ ప్రీతం సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించడంతో యువ వికాసానికి రేషన్‌కార్డు తప్పనిసరి కాదంటు ప్రభుత్వం ఉత్తర్వులు
- **21-55** యేండ్ల పేదలంతా రాజీవ్ యువ వికాసానికి ఏప్రిల్ **5**లోగా దరకాస్తు చేసుకోవాలి
- కాంగ్రెస్ ఎస్సీసెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పండి పెటంయ్య, ఉపాధ్యక్షులు గ్యార నర్సింహ్మా

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 27): పేదరిక నిర్మూళన, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు కాంగ్రెస్ ఎస్సీసెల్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా అన్నారు. 21 నుండి 55 యేండ్ల లోపు పేదలు, నిరుద్యోగులు తమ నైపుణ్యాన్నిబట్టి స్వయం ఉపాధిరంగంలో రాణించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం 6వేల కోట్ల రూపాయల నిధులతో రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన వివరించారు. ఈ మేరకు గురువారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న రాజీవ్‌యువ వికాసం పథకం ద్వారా లబ్ధిపొందేందుకు ప్రధానంగా అర్హులైన పేదలు అవస్థలు పడుతున్నారని, గడిచిన పదేండ్ల కాలంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్‌కార్డును జారీ చేయకపోవడంతో వేరు కాపురాలు వుంటున్నవారి పేర్లు సైతం తమ తల్లిదండ్రుల పేరిట ఉన్న పాత రేషన్‌కార్డుల్లో ఉండడం మూలంగా ఈ పథకానికి దరకాస్తు చేసుకోలేకపోయినట్లు గ్యార నర్సింహ్మా వివరించారు. దీంతో రేషన్‌కార్డుల మూలంగా అర్హులైన పేదలు నష్టపోతారని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి రాజీవ్ యువ వికాసానికి తగిన వెసులుబాటు కల్పించేలా చూడాలని ఇటీవల కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు పండి పెటంయ్యతో కలిసి తాము తెలంగాణ ఎస్సీ కమీషన్ చైర్మన్ ప్రీతంకు



రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్‌ను సత్కరించి కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

విన్ననించడం జరిగిందని వివరించారు. దీంతో ఆయన సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాసానికి దరకాస్తు చేసుకోవడానికి రేషన్‌కార్డు లేని వారు ఆదాయ ధృవపత్రాలు జతచేయాలని ఉత్తర్వులు వెలువరించినట్లు గ్యార నర్సింహ్మా పేర్కొన్నారు. యువత రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధిని ఎంచుకోవాలని కోరారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు ఏప్రిల్ 5లోగా ఈ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు దరకాస్తు చేసుకొని లబ్ధిపొందాలని గ్యార నర్సింహ్మా కోరారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పండి పెంటయ్య, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటి కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు చందుపట్ల యశస్విన్, రేవంత్‌మిత్రమండలి జిల్లా అధ్యక్షులు జింకల భాస్కర్‌లతో కలిసి రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ ప్రీతంను కలిసి రేషన్‌కార్డుల లేమి సమస్య పరిష్కారానికి కృషిచేసినందుకు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపినట్లు గ్యార నర్సింహ్మా వివరించారు.




యువ వికాసానికి రేషన్‌కార్డుల లేమి సమస్యను వివరిస్తున్న గ్యార నర్సింహ్మా

# ప్రజా పాలన అని నమ్మితే ప్రజలకు మురుగునీరు సరఫరా చేస్తారా : రావుల కోళ్ల నాగరాజ్



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 27)ప్రజా పాలన అని ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు మురుగునీరు సరఫరా చేస్తారా అని అధికార పార్టీ నాయకులను నిలదీసిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల కొల్ల నాగరాజ్...ఈ మేరకు ఆయన గురువారం కార్పొరేషన్ పరిధిలోని సాయి బాలాజీ నగర్ కాలనీలో నీటి సరఫరా అవుతున్న నివాసాల్లోకి వెళ్లి మంచినీటిని పరిశీలించారు. జలమండలి శాఖ నుండి సరఫరా అవుతున్న మంచినీటి విధానాన్ని నాగరాజుకు ప్రజలు వివరించారు. ఈ సందర్భంగా రావులకోళ్ళ నాగరాజ్ మాట్లాడుతూ... గత 20 రోజుల నుండి కలుషిత నీరు సరఫరా అవుతుండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు జలమండలి అధికారులకు ఫిర్యాదు చేయగా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. కార్పొరేషన్ ప్రజలకు శుద్ధమైన త్రాగే నీరు సరఫరా చేస్తామని హిమాయత్ సాగర్ చెరువులో నుండి



పైప్లైన్ వేసి.. 6 కోట్ల రూపాయల నిధులతో వాటర్ గ్రిడ్లు ఏర్పాటు చేసి నెల రోజులు కూడా కాకముందే ఆ ఫిల్టర్లు పనిచేయడం లేదని అన్నారు..... నాసిరకం వాటర్ ఫిల్టర్ గ్రిడ్లను ఏర్పాటు చేయడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ప్రజలకు మెరుగైన పాలన అందించవలసిన అధికారులు వారి సమస్యలను పక్కనపెట్టి కేవలం పన్నుల వసూళ్లపై దృష్టి పెడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే జలమండలి అధికారులు స్పందించి ప్రజలకు శుద్ధమైన నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సాయి బాలాజీ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా జీ.సురేశ్‌కుమార్




కొడంగల్, మార్చి 27 (మేజర్ న్యూస్):
రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కొడంగల్ పట్టణానికి చెందిన జీ.సురేశ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ నెల 25, 26, 27 తేదిల్లో నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర మహాసభల అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర కమిటీలో తనను సభ్యుడిగా ఎన్నుకోవడం సంతోషదాయకం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాల ద్వారా ప్రభుత్వాలను నిలదీస్తామన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు.

## అల్మాస్ గూడ బోయపల్లి ఎంక్లేవ్‌లో హైడ్రా హల్ చల్...

*మొదటిపేజీ తరువాయి...*

హైడ్రా అధికారులను బి ఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ భర్త బోయపల్లి శేఖర్ రెడ్డి వెంకటరెడ్డిలు అడ్డుకున్నారు. వారితో బోయపల్లి సోదరులు జెసిపి కి మమ్మలని చంపుకుంటూ ముందుకు పోవాలని భైఠాయించారు. ప్రభుత్వ దౌర్జన్యం బోయపల్లి శేఖర్ రెడ్డి అధికారులపై విరిచికు పడారు. వారికి అధికారుల మధ్య పెనుగులాటతో హైడ్రా అధికారులను దూషిస్తూ హైడ్రా సిఐ తిరుమలేష్ ను తోసివేయడంతో హైడ్రా సిబ్బంది శేఖర్ రెడ్డిని పక్కకు లాక్కళారు.మా సొంత స్థలంలోకీ ఎలాంటి నోటీసు లేకుండా అధికారులు దౌర్జన్యంగా చొరబడి మా ఆస్తులను ధ్వంసం చేశారని బోయపల్లి శేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత కొద్ది రోజుల క్రితమే కోర్టు ఇచ్చిన ఆదేశాలను చూపిన అధికారులు నిర్లక్ష్యంగా పక్కకు పడేశారని అన్నారు. మా సొంత పూర్వీకుల బోయపల్లి పోచిరెడ్డి, బాల్రెడ్డి లుది అంటూ సర్వేనెంబర్ 39, 40, 41, 42, 44 లోని 5 ఎకరాల 7 గుంటల భూమిలో 1982 జిపి లేఔట్ చేసి ఫ్లాట్లు విక్రయించారు. పార్కు స్థలం 236 గజాలు మెయిన్ రోడ్డుకు 25 ఫీట్ల చొప్పున రోడ్లు ఉంటాయన్నారు. ఆ కాలని బోయపల్లి ఎంక్లేవ్ గా ఏర్పాటు చేశారు.ఆ కాలనీ వాసులలో నున్న పోలీసు అధికారులు జనార్ధన్, సి ఐ సూర్య, జిహెచ్ఎంసి అధికారి రవీందర్ మాపై దౌర్జన్యానికి పాల్పడ్డారని బోయపల్లి శేఖర్ రెడ్డి ఆరోపించారు.ఈ స్థలంలో తాము వ్యవసాయం చేశామని అందుకు మీడియానే ప్రత్యక్ష సాక్ష్యం అని అన్నారు. మా తాతల నుండి ఈ స్థలంలో మేమే ఉంటున్నామని ఇప్పుడు కొత్తగా వచ్చిన హైడ్రా వ్యక్తిగత కక్షతో నాపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాలినిహసులుహైడ్రాతో న్యాయం జరిగిందిని సీఎం, హైడ్రా కమిషనర్ కు పాలభిషేకం చేశారు., బోయపల్లి ఎంక్లేవ్ లో ఎంతో కాలంగా నివాసం ఉంటున్న తమకు రోడ్లు లేకుండా మూసివేశారని ఈ విషయమై మున్సిపల్ అధికారులకు,స్థానిక కమిష్నరు తోపాటు ఏమ్మెల్యేకు చేప్పామని అన్నారు.ఆ తర్వాత హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయడంతో హైడ్రాతో తమకు న్యాయం జరిగిందని కాలనీ వాసులు చెబుతున్నారు. ఎవరు స్పందించకపోవడంతో చివరకు కాలనీవాసులు వారం రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పట్లో స్పందించిన స్థానిక ఎమ్మెల్యే స్థానికులకు ముందే వివాదం హైడ్రా వరకు వెళ్లక ముందె సదరు వ్యక్తికి ఫెన్సింగ్ ను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఫోన్ చేసి మరి చెప్పారు. ప్రొటెక్షన్ కావాలని మీర్పేట పోలీసులకు బుధవారం సాయంత్రమే లేఖ రాసినప్పటికీ ఘటన స్థలానికి పోలీస్ సిబ్బంది రాకపోవడం కాలనీవాసులు మండి పడుతున్నారు. అదేవిధంగా కాలనీ వాసులందరూ పార్కు స్థలంలో సూచిక బోర్డును ఏర్పాటు చేసిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బోయపల్లి ఎన్ క్లేవ్ కాలనీ ప్రెసిడెంట్ వేణుమాధవ్ రావు, జనరల్ సెక్రెటరీ పి. కవిత, విజయ్, అదర్ కాలనీ మెంబర్స్ తదితరులు ఉన్నారు.

# ముస్లిం మైనార్టీలకు సొంత ఖర్చుతో రంజాన్ కానుకలు




**అనిల్ యాదవ్ సొంత ఖర్చులతో రంజాన్ శుభ సందర్భంగా ముస్లింలకు కానుకలు.**

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 27):
16వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఏనుగులు అనిల్ కుమార్ దంపతులు సొంత ఖర్చులతో ముస్లిం మైనార్టీలకు కానుకలు అందజేశారు. భావితరాలకు అభివృద్ధి బాటలు వేస్తూ అన్ని వర్గాలతో మమేకమై సమభావంతో ముందుకు వెళుతున్న రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి ప్రస్తుత శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదర్శంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లెల్ గూడ మాజీ ఎంపీటీసీ ఏనుగుల అనిత యాదవ్ సౌజన్యంతో వారి సొంత ఖర్చులతో ముస్లిం మైనారిటీ మహిళలకు రంజాన్ కానుకలు ఫాష్ కాలనీ మసీద్ దగ్గర వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ తాజా మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజకుమార్, ఉయ్యాల నవీన్ గౌడ్, సిద్దాల పద్మ అంజయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్, మాజీ టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి, బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, జ్ఞానేశ్వర్ చారి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ బొమ్మకంటి దయానంద్ ముదిరాజ్, బి ఆర్ఎస్ నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి గీత, మున్సిపల్ భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత, సీనియర్ మహిళా నాయకురాలు నిర్మలారెడ్డి, ముస్లిం మైనార్టీలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెంచాలి

**మొదటిపేజీ తరువాయి...** జాబితాలో తీసివేయడం భాగస్వామికి అర్హత ఉన్నట్లయితే పెన్షన్ మంజూరి చేయడం, ఒక కుటుంబంలో ఒకరికే వృద్ధాప్య పింఛన్ ఉండేలా చూడడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడం వంటివి ఎంపీడీవోల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. చనిపోయిన కేసుల విషయంలో పూర్తిగా పరిశీలన చేసిన తర్వాతే నిర్ధారణకు రావాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ తో పాటు,వారి ఆదాయ మార్గాలు పెంచుకునే విధంగా ప్రైవేట్ ఆర్డర్లపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేకించి యూనిఫామ్స్ కుట్టడానికి రాష్ట్ర స్థాయిలో ఆరుగురు మాస్టర్ ట్రైనర్లను గుర్తించడం జరిగిందని వీరు మండల స్థాయిలో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ప్రతి జిల్లా , నియోజక వర్గ, మండల కేంద్రాలలో పెట్రోల్ బంక్ లను నిర్వహించాలని ఆలోచిస్తున్నందున జిల్లా స్థాయిలో పెట్రోల్ బంక్ ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించినట్టే, మండల, నియోజకవర్గాల స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ పెట్రోల్ బంకుల వద్ద రెస్టారెంట్ ,మాల్స్ నిర్వహించాలని, భవిష్యత్తులో ఇందిరా మహిళా శక్తి బజార్ వంటి వాటిని నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు . సాధారణ జీవిత బీమా, ప్రమాద బీమా ల పై ఆయన సమీక్షించారు. సర్ప్ సీఈవో దివ్య వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న 128 సెంటర్లలో ఐకేపీ కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ 34 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గన్ని బ్యాగులు సరిపడ అందుబాటులో ఉన్నాయని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని అన్నారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్ ,సుదీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సరోజ, మోహన్ బాబు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శ లోకేష్ కుమార్

**మొదటిపేజీ తరువాయి...** లబ్ధిదారులు మరణించిన వెంటనే వారి జీవిత భాగస్వామికి పింఛన్ మంజూరు చేయాలని, అలాగే వలస వెళ్ళినట్లు నమోదైన లబ్ధిదారుల విషయాలను పరిశీలించాలన్నారు.

**యూనిఫాం కుట్టు పనుల వేగవంతం**

ప్రతి పాఠశాలను మహిళా సంఘాలతో ట్యాగ్ చేసి, స్కూల్ యూనిఫాం కుట్టు పనులను జూన్ లోగా పూర్తిచేయాలని, అవసరమైన మిషన్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

**పెట్రోల్ బంకులు, మాల్స్, బజార్ల ఏర్పాటు**

మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు, మహిళా శక్తి మాల్స్, ఇంద్ర మహిళా శక్తి బజార్లు ఏర్పాటు చేయాలని, బజార్లు ప్రజలతో కిటకిటలాడేలా చూడాలని పేర్కొన్నారు.

**బీమా పథకాల అమలు** మహిళా సంఘాల సభ్యుల మరణాలకు సంబంధించి ప్రమాద బీమా, సాధారణ బీమా అమలును సమీక్షించి, లబ్ధిదారులకు సహాయం అందేలా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ సాంబశివరావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సుగుణబాయి, వ్యవసాయ శాఖాధికారిణి చంద్రకళ, డీఈఓ విజయ కుమారి, ఎల్డీఎం శివప్రసాద్, మెప్మా పిడి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు చూపించాలని ఆర్డీవో ఆఫీస్‌లో లబ్ధిదారుల బైఠాయింపు

**మొదటిపేజీ తరువాయి...** భూమిని అక్రమంగా ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించి గేట్లు ఎక్కించడానికి సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వందలాది మంది పేదలు తమకు ఇచ్చిన సర్టిఫికెట్లను తీసుకొని తమ భూమిని దక్కించుకోవడం కోసం పీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రంగారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్,సామెల్, జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, జగన్, కే. జగన్ సిపిఎం పార్టీ నాయకుల పట్ల పోలీసులను ఉపయోగించి దమన కాండను సృష్టించడానికి సిపిఎం పార్టీ కందుకూరు మండల కార్యదర్శి బుట్టి బాలరాజ్ తీవ్రంగా ఖండించారు. మీకేం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సిపిఎం నాయకుల పట్ల ఇళ్ల స్థలాల లబ్ధిదారుల భాష పోలీసులు జరిపిన లాఠీచార్జి అక్రమ అరెస్టులను నిరసిస్తూ కందుకూరు ఎమ్మార్వో ఆఫీసు నుండి శ్రీశైలం హైవేపై వరకు ర్యాలీ నిర్వహించారు పేదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ఇండ్ల స్థలాల లబ్ధిదారులకే స్థలం అప్పజెప్పాలని రామోజీరావు లాంటి కార్పొరేటర్లకు ప్రజల భూమిని ఆక్ర మించుకునే అధికారం ఎక్కడిదని ఈ సందర్భంగా ఆయన అన్నారు ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలకు సర్టిఫికెట్లు ఉండగా బడా పెట్టుబడిదారైనా రామోజీ లాంటి వారికి పోలీసు రక్షణ కల్పించి ప్రభుత్వమే ఇచ్చిన ఇంటి స్థలాల సర్టిఫికెట్ దారులను వారి భూమిలోకి వెళ్లకుండా నిర్బంధించి నాటి చార్జ్ చేయడానికి అక్రమ అరెస్టులను ఎంతవరకు కొనసాగిస్తారన్నారు. గతంలో తెలంగాణ సాయుధ పోరాటం నడిపి పది లక్షల ఎకరాల భూమి పంచిన ఎర్రజెండా నాయకత్వంలో పాషా నరహరి లాంటి అమరుల ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు లాఠీలకు తూటాలకు వెనుతిరగడని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇంటి స్థలాలు పేదలకు ఇప్పించి ఇల్లు కట్టుకోవడానికి సహకరించాలని లేనిపక్షంలో గత ప్రభుత్వాలకి పట్టిన గతిని రేవంత్ రెడ్డి సర్కాకు పట్టిస్తారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అంకగళ్ల కుమార్ బుడ్డీరపు శ్రీనివాస్, సాతూరి కుమార్, రావి చెట్టు చందు, శ్రీశైలం, చిర్ర నరసింహ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సిద్ధమా అంజయ్య గండు మహేందర్ సిఐటియు ఎలక్ట్రికల్ వర్కర్స్ సంఘం జిల్లా నాయకులు నేదునూరు సిపిఎం పార్టీ సెక్రెటరీ ఇండ్ల స్థలాల లబ్ధిదారులు అంజమ్మ, ఇందిరమ్మ, యాదమ్మ, అండాలు, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు సమస్య లపై అసెంబ్లీలో 4వ సారి మాట్లాడిన ఎమ్మెల్యే బుయ్యాని

- తాజాగా మైనార్టీల గురించి మాట్లాడిన ఎమ్మెల్యే
- బుయ్యాని స్పీచ్ అదుర్స్



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 27): తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి వివిధ సమస్య లపై గురువారం నాడు మరో సరి అసెంబ్లీలో సుదీర్ఘంగా మాట్లాడారు. మూడు సార్లు ముచ్చటగా పలు సమస్యల పరిస్కారం గురించి మాట్లాడిన ఎమ్మెల్యే నాలుగోవ రోజు మైనార్టీల సమస్య లు, పాలిటెక్నిక్ కళాశాల కోసం మాట్లాడారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో చేస్తున్న చెరువుల సుందరి కారన, మాదిరిగా తాండూరు లోని గొల్ల చెరువు, వికారాబాద్‌లోని శివ రెడ్డి పేట్ చెరువును సుందరి కరణ చేయాలి అని ఎమ్మెల్యే కోరారు. అలాగే మహిళ సంఘాల గురించి కూడా ఎమ్మెల్యే ప్రస్థావించారు మహిళ సంఘాలకు వివిధ వాటిలో భాగస్వామ్యం కల్పించాలి అని పేర్కొన్నారు. బషీరాబాద్ మండలం కోర్విచెడ్ గ్రామంలో మహిళసంఘాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యత అప్పగించడం జరిగింది వారు చక్కగా సక్సెస్ అయ్యారని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. ఎమ్మెల్యే లేవనేత్తిన సమస్యలపై మంత్రి సీతక్క జవాబు ఇచ్చారు.

# సొంత నిధులతో వీధి దీపాలను వేయించిన ఎంఐఎం పార్టీ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్



వీధి దీపాలను అమరుస్తున్న మున్సిపల్ సిబ్బంది.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 27):

వికారాబాద్ పట్టణ 13 వార్డు ఎంఐఎం నాయకులు మహమ్మద్ ఇమ్రాన్ తన స్వంత నిధులతో వీది దీపాలను వేయించారు. రంజాన్‌మాసం సందర్భంగా రాత్రి సమయాల్లో ముస్లీం సోధరులు నమాన్‌కు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నందున మహమ్మద్ ఇమ్రాన్ స్పందించి వీది లైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మొత్తం 50 వీది దీపాలను అమర్చడం జరిగిందన్నారు. ఈ లైట్లను తెచ్చి చాలా రోజులు అయినప్పటికి మున్సిపల్ సిబ్బంది సమయం ఇవ్వకపోవడంతో కాస్త లేట్ అయ్యిందన్నారు. గురువారం కమీషనర్ జాకిర్ అహ్మద్ ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది తమ వార్డులోకి వచ్చి తము తెచ్చిన లైట్లను అమర్చడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కమీషనర్ స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# రూ. 5.80 కోట్ల నష్టపరిహారం చెక్కులు అందజేత

*మొదటిపేజీ తరువాయి...*

పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఓకే విడత లో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం ద్వారా తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. దుద్యాల మండలం, హకీంపేటలో పట్టా భూమి కలిగిన 32 మంది రైతులు 29 ఎకరాల భూమిని పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద రూ. 5,80,00,000 కోట్ల విలువగల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో దుద్యాల మండలం తహసీల్దార్ కిషన్, జి సెక్షన్ సూపరింటెండెంట్ నాఫీస్ ఫాతిమా, టీఎస్ఐఐసి అసిస్టెంట్ మేనేజర్ అనురాధ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**PUBLI NOTICE**

**I, RAJESH TANEJA,** aged about 46 years, residing at Flat No G 1 bhavana Enclave Beside Chandana Hospital New Bowenpally Scendrabad Telangana do hereby solemnly affirm and state as follows:

1. That I .am the deponent herein and am well acquainted with the facts stated in this affidavit.
2. That i am Selling the property bearing No. Plot No. 281/A admeasuring 200 square yards, in Survey Nos. 245 268 to 273 situated at Athvelly Village, Medchal Mandal, Medchal Malkajigiri District, Telangana
3. That if any person has any objection regarding the said purchase or has any legal claim, they are hereby requested to approach the undersigned within (one week) from the date of publication of this notice
4. That in the absence of any objection within the stipulated time, it shall be presumed that no one has any objection to the said purchase, and the transaction shall proceed accordingly.
5. That the statements made above are true and correct to the best of my knowledge and belief.
4. That the contents of this affidavit are true and correct to the best of my knowledge and belief. If any statement is found to be false, I shall be liable for consequences under Sections 199 & 200 of the IPC.

Sworn and signed before me on this 24 day of March 2025.

**Sworn and signed before me on this 24 day of March 2025**

**Sd/-T.B.DHANANJAYA**
B.A.L.LB
ADVOCATE NOTARY
G.O.Ms.8/11
H.No: 126, Pothaipally (Vill)
Thumkunta tviunicipality-78.
M.M. DIST-

**LOSS OF DOCUMENTS**

I Sri. MANDALA VENKATESH S/o CHENNAIAH, Aged about 44 Yrs, Occu: Business, H.No: 3-122 DABILGUDA Village, Mdl: Maheshwaram, Rangareddy Dist. I Have Lost of my Original Sale Deed. I Have Been Travelling by Bus Dabilguda Village To Maheshwaram On 08 March 2025 I Have lost of My Original Sale Deed Doc No: 8321/2006, Dt 06-06-2006 SRO Maheshwaram, R.R Dist If Anybody Found Please Cont : 9912366923

# రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగులకు చేయూత

- ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోండి : సీనియర్ కాంగ్రెస్ నేత బండి జగన్నాథం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 27): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగ యువత ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండి జగన్నాథం పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చాక ఉద్యోగ నోటిఫికేషన్లు మరియు స్వయం ఉపాధి అవకాశాలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా వెనుకబడిన వర్గాలకు చెందిన యువతకు మూడు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు తెలిపారు.ఈ పథకం ద్వారా యువత ఆర్థిక కార్యకలాపాల్లో ప్రవేశించి ఆదాయ మార్గాలు పెంచుకోవచ్చని, వ్యాపార యూనిట్లు ఏర్పాటుకు ఇది గొప్ప అవకాశమని చెప్పారు. నిరుద్యోగాన్ని తగ్గించేందుకు, యువతకు ఆర్థిక స్థిరత కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# పేద ప్రజలపై వేసిన ఇంటి పన్నుల భారం వెంటనే తగ్గించాలి : అందెల శ్రీరాములు

● ప్రభుత్వానికి చేతనైతే పాతబస్తీలో పన్నులు వసూలు చేయండి ● పెంచిన ఆస్తి పన్నును వెంటనే తగ్గించకపోతే తమ పోరాటాన్ని ఉదృతం చేస్తాం ● బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్



మీర్పేట్ ఇంటి పన్నులు తగ్గించాలని నిరాహార దీక్ష విజయవంతం అయింది.

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 27): పేద మధ్య తరగతి ప్రజలపై ఇంటి పన్నుల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెను భారం మోపుతుందని ధ్వజమెత్తు, ప్రభుత్వానికి చేతనైతే పాతబస్తీలో పన్నులు వసూలు చేయాలని మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అందెల శ్రీరాములు యాదవ్ చాలెంజ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గం లోని గురువారం ఉదయం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజలపై పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందేల శ్రీరాములు యాదవ్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి తో పాటు బిజెపి



అందెల శ్రీరాములు జిల్లా అధ్యక్షులు ఇంటి పన్నుపై ధ్వజమెత్తారు.

సీనియర్ నాయకుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ ఈఏడాది బాలాపూర్ గణనాథుని ప్రసాదం దక్కించుకున్న కోలన్ శంకర్ రెడ్డి హాజరై తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.... పేద మధ్యతరగతి ప్రజలపై ఇంటి పన్నుల రూపంలో కాంగ్రెసు ప్రభుత్వం పెను భారం మోపుతోందని ధ్వజమెత్తారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో కూడ పెంచిన పన్నులపై భారతీయ జనతా పార్టీ పోరాటం చేసిందని పేర్కొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీపై కూడా పోరాటం చేస్తుందని గుర్తు చేశారు.

కానీ ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలలు అయినప్పటికీ బిఆర్ఎస్ కంటే అధికంగా పన్నుల భారం మోపుతోందని ఇంటి పన్నుల భారం తగ్గించే వరకు తమ పోరాట కార్యాచరణ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రజల పక్షాన రోడెక్కి పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. అధికారులను ఇంటింటికి తిరుగుతూ పన్నులు వసూలు చేసే ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆస్తి పన్నును వెంటనే తగ్గించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున కాలనీవాసులు మహిళలు కాలనీ అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజి సమస్యకు పరిష్కారం చూపాలి



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 27)ః మణికొండ మున్సిపల్ లోని బిఆర్ ఎస్పార్టీ ఏర్పాటుచేసిన గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమంలో భాగంగా లక్ష్మీనగర్ కాలనీలలో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా స్థానికంగా ఉన్నా తారా కిచెన్కి విచ్చేసిన సందర్శకుల కామెంట్ ప్రకారం జిహెచ్ఎమ్సి కంటే రెండు రెట్లు అధికంగా మున్సిపల్లోని ఇంటి ఆస్తిపన్ను చెల్లిస్తున్నప్పటికి స్థానికంగా సరైన రోడ్లు, మంచినీరు లేకపోవడం ట్రాఫిక్తో సతమతమవుతున్నామని అన్నారు. సరైన డ్రైనేజి వ్యవస్థ లేని కారణంగా వర్షాకాలంలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి రోడ్ నెంబర్ 9లో ఉన్న ఇండ్లను వర్షపను నీరు ముంచెత్తుతుందని కావున డ్రైనేజి వ్యవస్థను పనర్నిర్మించాలని కొరుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభగళ్ల ధన్రాజ్, గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్రెడ్డి, సంగం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, బండమీద మల్లేష్, దిలీప్, కి రణ్యాలల, కందాడ ప్రవీణ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, బాలాజీ, తిరుపతి చందు, రాజేంద్రప్రసాద్, బంగారుబాబు, కార్తీక్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మక్తమాధారంలో ఘనంగా వనమహోత్సవం


వనమహోత్సవంలో ఏఎమ్సి చైర్మన్ దంపతులు, గ్రామస్థులు

కడ్తాల్, మేజర్న్యూస్ ( మార్చి 27): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామంలో గురువారం ప్రజలు వనమహోత్సవ కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ పిల్లాపాపలతో కలిసి ఉదయమే గ్రామ సమీపంలోని తమ తమ వ్యవసాయ పొలాలకు చేరుకొని బంధుమిత్రులతో కలిసి గ్రామదేవతలకు నైవేద్యాలు సమర్పించి విందుభోజనాలతో సాయంత్రం వరకు ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా గ్రామస్థుల వనమహోత్సవంలో ఆమనగల్లు మార్కెట్కమిటి చైర్మన్ యాట గీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్ దంపతులు హాజరై ప్రజలతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యాట జంగయ్య, పార్వతమ్మ, పద్మమ్మ, మంజుల, సంతోష, హారిక, రమేష్, లావణ్య, చరణ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ అప్రజాస్వామిక విధానంపై కాంగ్రెస్ పోరు :వినోద్

● ప్రతీ ఇంటికీ జైబాపు, జైభీమ్ నినాదం తీసుకెళ్తాం : కేఎల్ఆర్ ● ఏప్రిల్ 2 నుంచి పల్లెపల్లెన జైసంవిధాన్ అభియాన్



సమావేశంలో మాట్లాడుతూన్న కాంగ్రెస్ నాయకులు వినోద్

మహేశ్వరం,మేజర్న్యూస్(మార్చి 27): దేశంలో ప్రధాని నరేంద్రమోడీ పాలన అప్రజాస్వామికంగా కొనసాగుతుందని జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమ ఇన్చార్జి వినోద్ అన్నారు. గురువారం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్ని వినోద్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగం, అంబేద్కర్పై హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ చేస్తున్న అంతర్గత దాడి, దేశాన్ని ముక్కులు చేసే కుట్రపై కాంగ్రెస్ అగ్రనాయకత్వం దేశవ్యాప్తంగా ఓ ఉద్యమాన్ని చేపట్టిందని వినోద్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కులగణన చేసి తెలంగాణలో రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించి సీఎం రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.రాజ్యాంగం కల్పించిన అన్ని రాజకీయ అవకాశాలు ప్రతీ ఒక్కరికీ దక్కేలా కృషి చేస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. స్వాతంత్ర్య పితామహుడు గాంధీజీని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ని దేశం మరిచిపోయేలా బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తుందని లక్ష్మారెడ్డి ఆరోపించారు.ఇటీవల హత్య చేయబడ్డ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అడ్వకేట్ ఇజ్రాయిల్ ఆత్మకు శాంతి చేకూరాలని సమావేశంలో మౌనం పాటించారు కాంగ్రెస్ నేతలు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, సీనియర్ నాయకులు దేపభాస్కర్ రెడ్డి, మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణానాయక్, ఏనుగు జంగారెడ్డి, జేఏసీ ఛైర్మన్ రఘుపతి, వైఎస్ ఛైర్మన్ చాకలి యాదయ్య, డైరెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రావు, శివగళ్ల యాదయ్య, అల్లే కుమార్, బోద పాండు రంగారెడ్డి,నాగేందర్ రెడ్డి, సుభాన్ యాదవ్,నరసింహ, శ్రీధర్, బోయిన శంకర్ యాదవ్, పున్నా గణేష్, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అమరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, మహిళ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


బాధిత కుటుంబీకులకు సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న లచ్చిరాంనాయక్

కడ్తాల్, మేజర్న్యూస్ (మార్చి 27):

కడ్తాల్ మండలం వాసుదేవ్పూర్ గ్రామానికి చెందిన పాత్లావత్ శ్రీనునాయక్కు తెలంగాణ ఫుడ్కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన 13500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గురువారం కర్కల్పహాడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నేత పాత్లావత్ లచ్చిరాంనాయక్ బాధిత కుటుంబీకులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన పాత్లావత్ శ్రీనునాయక్ అనారోగ్యం బారినపడి హైద్రాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా ఆయనకు ప్రభుత్వం ద్వారా వైద్యఖర్చులు మంజూరుచేయించాలని ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్రెడ్డిని ఆశ్రయించడంతో వెంటనే స్పందించిన ఆయన శ్రీనునాయక్ కు 13వేల 500 రూపాయలను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించినట్లు తెలిపారు. అడిగిన వెంటనే శ్రీనునాయక్ కుటుంబానికి మేలు చేకూర్చిన ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీపివాస్రెడ్డికి బాధిత కుటుంబీకుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు లచ్చిరాంనాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్, గ్రామనాయకులు చందర్ నాయక్, దేవా నాయక్, ప్రవీణ్ నాయక్, లడ్డు, పవన్ నాయక్, శ్రీధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత ఉన్నత విద్య అందించడం అభినందనీయం


మదరస్సా ప్రిన్సిపల్ను సన్మానిస్తున్న ముస్లిం మత పెద్దలు.


ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 27):

ఆమనగల్లు పట్టణంలో మదరస్సా ను స్థాపించి విద్యార్థులకు ఉచిత ఉన్నత విద్యను అందించడం అభినందనీయమని మదరస్సా అధ్యక్షులు సయ్యద్ ఖలీల్ చెప్పారు. గురువారం రాత్రి విద్యాదాత, దారుల్ ఉలూమ్ అన్వారే ముస్తఫా ప్రిన్సిపల్ మౌలానా అబ్దుల్ కరీం ను ముస్లిం మత పెద్దలు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆమనగల్లులో తొలిసారిగా మదరస్సా ను స్థాపించి పదిమంది విద్యార్థులకు కంఠస్థ ఖురాన్ బోధన నేర్పి ఆఫీజ్ ఏ ఖురాన్ ఉన్నత విద్యను అందించడం హర్షనీయమన్నారు. ఖురాన్ పటన పూర్తి చేసిన విద్యార్థులు ఖురాన్ యొక్క బోధనలను, మహమ్మద్ ప్రవక్త ఆచరణ ను ప్రపంచానికి అందించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మదరస్సా కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు మహబూబ్, నజీమోద్దీన్ బాబా, అప్సర్, ఫరూక్, రఫీ, అల్తాఫ్, షరీఫ్, హనీఫ్, అజీమ్, అక్బర్, నాజర్, హఫీజ్, అహ్మద్, అఫ్రోచ్ ,మొక్తార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ అవసరతలకు అనుగుణంగా

# నూతన ఆవిష్కరణలు చేపట్టాలి

● రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి మాజీ ఉపాధ్యక్షుడు, హెచ్‌సియు ప్రొఫెసర్ డాక్టర్ వి.వెంకటరమణ



సమావేశంలో మాట్లాడుతున్న నల్ల మల్లారెడ్డి.



టెక్ ఫెస్ట్ 2025 పోస్టర్ ఆవిష్కరణ దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 27) : ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొని నూతన ఆవిష్కరణలు చేపట్టి సాంకేతిక విప్లవానికి నాంది పలకాలని రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి మాజీ ఉపాధ్యక్షుడు, హెచ్‌సియు ప్రొఫెసర్ డాక్టర్ వి.వెంకటరమణ అన్నారు. పోచారం మున్సిపాలిటీ కాచవాని సింగారం పరిధి దివ్యానగర్ నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల టెక్ ఫెస్ట్ 2025 కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని విశిష్ట అతిథి ఎంఎస్‌ఎంఈ మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ కె.సి.చౌదరీ, నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి లతో కలసి జ్యోతి ప్రజ్వాల చేసి గురువారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు తమకు తామే స్వీయ మార్గ నిర్దేశం చేసుకోవాలని, ఎన్ని సవాళ్ళు ఎదురైన, అనుభవాలనే పాఠాలుగా మలుచుకొని లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. అంతకు ముందు నల్ల మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో విషయ పరిజ్ఞానంతో పాటు సృజనాత్మకత తోడైనప్పుడే నూతన ఆవిష్కరణలు సాధ్యమని అన్నారు. అందరిలో ఒక్కరిగా కాకుండా తన ప్రత్యేకతను చాటుకునే విధంగా నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ దివ్య నల్ల, విద్యా సంస్థల కోశాధికారి డాక్టర్ స్నేహ నల్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎన్.వి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రాజశేఖర్, వివిధ విభాగాధిపతులు, ఆధ్యాపకులు వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మార్చి, 27):
రంజాన్ ఉపవాసాలు ఆచరించే భక్తుల కోసం దావత్-ఏ-ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసాలు ఆచరిస్తున్న ముస్లింలకు ఘట్‌కేసర్‌లోని జామ మసీద్ వద్ద మున్సిపల్ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరై నమాజ్ అనంతరం ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ...

రంజాన్ మాసంలో ముస్లింలు నిష్టతో సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం దాకా ఉపవాస దీక్షను పాటించి విరమణ చేసే ఇఫ్తార్‌లో తాను పాల్గొనడం పూర్వజన్మ సుకృతమన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే మనదేశంలో కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులను ఇవ్వడం ఔన్నత్యానికి నిదర్శనమన్నారు. ముస్లింలంతా ఆనందోత్సహాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరుతూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు-మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, బండారి అంజనేయులుగౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, బేతాళ నర్సింగ్‌రావు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాయిపల్లిలో సమస్యలు పరిష్కరించాలి

● సిపిఎం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేత



దోమ మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలనీ సిపిఎం మండల నాయకులు సత్తయ్య ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శ్రీవాణికి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా మంచినీటి సమస్య, ఆత్మీయ భరోసా అర్హులైన వారికీ అందజేయలనీ,అలాగే ఎస్సి కాలనీకి బోరు మంజూరు చేయాలన్నారు. సిసి రోడ్డు,అండర్ డ్రైనేజీ ప్రభుత్వ పాఠశాల భవనం ముందు మంచినీటి బోరు వేయించాలని, మైసమ్మ గుడి ముందుగల చేతి పంపు బోరును తొలిగించి దానిలో సింగిల్ ఫేస్ మోటరు బిగించాలని,అలాగే ఉపాది హమీ జాబు కార్డు లేని వారికి అర్హులైన వారికి కొత్త కార్డులను మంజూరు చేపించలని కోరారు. అలాగే హనుమాన్ గుడి మరియు పాచమ్మ దేవాలయం వెళ్లే రోడ్డులో సిసి రోడ్లను మంజూరు చేయాలనీ పంచాయతీ కార్యదర్శినీ కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రమేష్, వెంకటేష్, రాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి గ్రామంలో మిషన్ భగీరథ

# నీళ్ల సమస్యను పరిష్కరించాలి

● పరిగి డీఈకి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు


వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్ న్యూస్ (మార్చి 27)ః దోమ మండలపరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా 40 కుటుంబాలకు మిషన్ భగీరథ నీళ్లు అందడం లేదని పక్కన ఉన్నటువంటి రైతులు పొలాల దగ్గర నుండి నీళ్లు తీసుకురావడానికి వెళితే అక్కడ కూడా వారికి నీళ్లు ఇవ్వడం లేదని వాపోతున్నా రు. సమస్యను పరిష్కరించి త్రాగునీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయరవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ మా గ్రామం యొక్క మంచినీటి సమస్యని పరిష్కరించి మిషన్ భగీరథ నీళ్ళు అందే విధంగా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చేగురి శ్రీనివాస్,బోయ ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

## రేపు తట్టెపల్లి పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

● సభ్యులు అందరు పాల్గోని విజయవంతం చేయాలి ● చైర్మన్ లక్ష్మారెడ్డి



పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 27): పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేం ఈ నెల 29 శనివారం ఉదయం 11.00 గంటలకు ప్రారంభం అవుతుందని సంఘం చైర్మన్ లక్ష్మారెడ్డి , సీఈఓ రాజమౌళి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సంఘం యొక్క జమ ఖర్చులు సమావేశంలో తెలియచేయటం జరుగుతుంద న్నారు. అధ్యక్షుల వారి అనుమతితో ఇతర అంశాలు చర్చించుట గురించి సమావేశం నిర్వహించటం జరుగుతుందని సీఈఓ రాజమౌళి తెలిపారు. సర్వసభ్య సమావేశంకు సర్వసభ్యులు అందరు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు పెద్దేముల్ గ్రామ పంచాయతి వద్ద

● తై బజార్, వాటర్ ఫీల్టర్, దుఖాణాలు వేళం

● పెద్దేముల్ గ్రామ పంచాయతి కార్యదర్శి లాలప్ప



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 27): నేడు (శుక్రవారం) పెద్దేముల్ గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద తై బజార్, వాటర్ ఫీల్టర్‌తో పాటు దుఖాణాలు(షటర్లు) వేలం వేయటం జరుగుతుందని గ్రామ పంచాయతి కార్యదర్శి లాలప్ప తెలియచేశారు. గ్రామ పంచాయతి ప్రత్యేకాధికారి ధీరణ్‌కుమార్ అధ్యక్షతన వేళం వేయటం జరుగుతుందన్నారు.తై బజార్ , వాటర్ ఫీల్టర్‌లకు తేది 31 -03-2026 వరకు అద్దెకు ఇవ్వడానికి వేళం వేయడం జరుగుతుందన్నారు. అంతే గాకుండా 1నుండి 9 నెంబర్లు గల షటర్లను కూడ వేళం వేయటం జరుగుతుందన్నారు.వేళంలో పాల్గోన దలుచుకునే వారు గ్రామ పంచాయతి విధించే షరతులకు లోబడి వేళం పాటల్లో పాల్గోనాలని, వేళం పాటను ఈ నెల 28న ఉదయం 10.30 నిమిషాలకు గ్రామ పంచాయతి ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వేళంలో పాల్గోను వారు ఇంటి పన్ను, నల్ల పన్ను బకాయిలు ఉండ రాదన్నారు.వేళంలో దక్కించుకునే వారం అదే రోజు పూర్తి డబ్బులు చెల్లించాలని పంచాయతి కార్యదర్శి లాలప్ప తెలియచేశారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీవో ఎల్.గీతారెడ్డి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 27)ః రాష్ట్ర అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం కింద అర్హులైన వారు సమీప మీసేవ కేంద్రాల్లో ఏప్రిల్ 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని మూడు చింతలపల్లి ఎంపీడీవో ఎల్.గీతారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక లక్ష 50 వేల లోపు ఆదాయం ఉండి ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ ఈబీసీ ఈ డబ్ల్యూ ఎస్ కమ్యూనిటీకి చెందిన వారై ఉండాలని, వ్యవసాయ యాత్ర పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి వయసు 21 నుంచి 55 సంవత్సరంలోపు ఉన్నవారు అర్హులన్నారు. అలాగే వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల పథకాల కోసం 21 నుంచి 60 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు అర్హులని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న త ర్వాత ఒరిజినల్ దరఖాస్తులనుఎంపీడీవోకార్యాలయంలో సమర్పించగలరని ఆమె కోరారు.

## కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు పెద్దపీఠ

● ఎంపీ నిధులతో సిసి రోడ్లు

● బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రవీందర్



పూడుర్ మేజర్ న్యూస్ (మార్చి 27)ః గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కంకల్ గ్రామంలో ఉప్పరి కాలనీలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిధులతో, మిట్ట పరమేశ్వర్ రెడ్డి సహకారంతో సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో సిసి రోడ్లు,డ్రైనేజ్ పనులు ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, విట్టల్, శంకర్, అశోక్, అనంతయ్య, శివ కుమార్, శ్రీనివాస్, వీరేష్ పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 27):వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఇబ్రహీంపట్నం మండలం ఇందిరా నగర్ కాలనీకి చెందిన వలవోజు యాదమ్మ గత నాలుగు నెలలుగా తన భర్త వలవోజు నరసింహులు(55) మద్యానికి బానిసై పనిచేయకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. దీని కారణంగా ఈ నెల 23న ఉదయం 11 గంటలకు యాదమ్మ తన భర్తని స్వగ్రామం సర్దార్ నగర్ కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులతో కలిసి మందలించారు. దీంతో నరసింహులు తన భార్య యాదమ్మతో గొడవ పెట్టుకుని ఇంటి నుండి వెళ్లిపోయి, ఇంటికి తిరిగి రాలేదు. తన భర్త గురించి యాదమ్మ చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ఫలించకపోవడంతో యాదమ్మ పహాడీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తుక్కుగూడలో కాంగ్రెస్ నేతల సమావేశం

● కేఎల్ఆర్‌తో కలిసి పాల్గొన్న షేక్ జహంగీర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 27):
దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలన అప్రజాస్వామికంగా కొనసాగుతుందని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తుక్కుగూడలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. భారత రాజ్యాంగం, అంబేద్కర్ పై హోంమంత్రి అమిషా, బిజెపి నేతలు చేస్తున్న అంతర్గత దాడిపై కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. కులగనన చేపట్టి సీఎం రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు.

## విద్యావాలెంటీర్‌కు రూ. 5వేలు వేతనం అందజేత



విద్యావాలెంటీర్‌కు వేతనం అందజేస్తున్న దామోదర్‌రెడ్డి

కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 27 ):
మండల పరిధిలోని చెరుకుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యావాలేంటీర్‌గా పనిచేసిన సరూపకు ఒక నెల వేతనం రూ. 5వేలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివారెడ్డి మాట్లాడుతూ... దాతల సహాకారం ఎంతో గొప్పదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరేపేద విద్యార్థుల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసిన దాతల సహాకారం అభినందనీయం అన్నారు. విద్యావాలేంటీర్‌కు ఒక నెల వేతనం అందజేసిన పిఏసిఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డికి గ్రామస్తులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణరెడ్డి, పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ యాదయ్య, సుష్మ, వనిత, తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాహనాల వేలం

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 27) :
రంగారెడ్డి జిల్లా ప్రోహిబిషన్-ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాల మేరకు చేవెళ్ల ఎక్సైజ్-ప్రొహిబిషన్ కార్యాలయంలో ఈనెల 28న వాహనాల వేలం వేయనున్నట్లు చేవెళ్ల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీలత గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలను ఉదయం 11గంటలకు చేవెళ్ల ఎక్సైజ్ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు, ఆసక్తిగల వారు వేలంలో పాల్గొని వాహనాలను పొందగలరని తెలిపారు.

# సింగిల్‌విండో ద్వారా తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలి

● చేగూర్ సింగిల్‌విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్



రైతులకు రుణాల చెక్కులు అందజేస్తున్న చైర్మన్ గొల్లపల్లి అశోక్

నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 27): సింగిల్‌విండో ద్వారా తీసుకున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను రైతులు సకాలంలో చెల్లించి వేరొకరికి కొత్త రుణాలు మంజూరుచేసేందుకు సహకరించాలని నందిగామ మండలం చేగూర్ సింగిల్‌విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్ కోరారు. చేగూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు 10కోట్ల రుణాలు మంజూరుచేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. చేగూర్ సింగిల్‌విండో కార్యాలయంలో గురువారం చైర్మన్ గొల్లపల్లి అశోక్ అధ్యక్షతన మహాజన సమావేశం నిర్వహించారు. పిఏసిఎస్ సిఇఓ వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి అధ్యక్షులు గొల్లపల్లి అశోక్, పాలకవర్గసభ్యులు, సభ్యత్వం కలిగిన రైతులు హాజరయ్యారు. ఈసందర్భంగా మహాజన అంశాలను ఒక్కొక్కటిగా చైర్మన్ గొల్లపల్లి అశోక్ వివరించారు. అనంతరం మహాజన సభకు సంబంధించి వార్షిక నివేదికను సంఘ కార్యదర్శి ఎం వెంకటయ్య చదివి వినిపించగా పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యక్షులు మున్నూరు పద్మారావు, బండి మల్లేష్, సలిబిండ్ల మర్రెడ్డి, రామావత్ పాండు, చిర్రా నర్సింహులు, పాలకొండ చంద్రశేఖర్, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భఃగా సింగిల్‌విండో చైర్మన్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు ఇచ్చుట, తిరిగి వసూలు చేయడం మొదలు మొండిబకాయిలను వసూలు గురించి వివరించారు. అదేవిధంగా సింగిల్‌విండో సభ్యత్వం గురించి సమావేశంలో చర్చించారు. రైతులు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే అలాంటి రైతులకు వడ్డీ రాయితీ ఉంటుందని గొల్లపల్లి అశోక్ వెల్లడించారు. సింగిల్‌విండో ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు ఈ సంవత్సరంలో అందుబాటులో ఉంచుతామని ఆయన పేర్కొన్నారు. సింగిల్‌విండో అభివృద్ధికి పాలకవర్గ సభ్యులతో పాటు రైతులంతా సహకరించాలని చైర్మన్ గొల్లపల్లి అశోక్ కోరారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

● నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఇందిరమ్మ హౌసెస్ కోఆర్డినేటర్ కామోజీ తిరుపతయ్య

బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 27): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 6000 కోట్ల నిధితో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ హౌసెస్ కోఆర్డినేటర్ రామోజీ తిరుపతయ్య కోరారు. గురువారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ అర్హులైన యువతీ యువకులు ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్లను కనుమరుగు చేసి యువతకు ఎలాంటి ఉపాధి కల్పించలేదని బడ్జెట్లో నిధులు పెట్టడమే తప్ప ఖర్చు చేసింది లేదని వాటిని వేరే వాటికి మళ్ళించారని, నిరుద్యోగ యువతను జిరాక్స్ ఖర్చులకు బలి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలలలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాజీవ్ యువ వికాసాన్ని అర్హులైన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఇంద్రమ్మ హౌస్ కోఆర్డినేటర్ కామోజీ తిరుపతయ్య ప్రజలకుసూచించారు.



# లార్డ్స్ పాఠశాలలో వైభవంగా క్రీడో కార్యక్రమం



లార్డ్స్ పాఠశాలలో క్రీడో కార్యక్రమం

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 27): బడంగ్పేట్‌లోని లార్డ్స్ పాఠశాలలో ప్రాథమిక విద్యార్థుల ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని జరుపుకున్నారు. క్రీడో ఆధ్వర్యంలో జరిగిన పేరెంట్స్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రాంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు చేసిన ప్రయోగాలు ప్రదర్శనలు చూపారుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రీ ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుండి చదువు మీద సంపూర్ణ అవగాహన ఆసక్తి కలగజేస్తే ఆ విద్య నిరంతరం ఎదుగుతుందని అట్టి విద్యను మర్చిపోవడం జరిగిందని అన్నారు. లార్డ్స్ విద్య సంస్థ ప్రీ ప్రైమరీ చిన్నారులకు వినూత్న విద్యా విధానాన్ని (క్రీడో) అవలంబిస్తుందని తెలియజేశారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ... లార్డ్స్ పాఠశాలలో నేర్పే చదువులు చూస్తే పిల్లల భవిష్యత్తు మీద సంపూర్ణ నమ్మకం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపల్ సంతోష, ఇన్చార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి.

# మార్చ్ 31లోగా ఆస్తి పన్ను చెల్లించండి

● 90 శాతం వడ్డీ మాఫీ రాయితీని పొందండి: జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 27):
జల్ పల్లి పురపాలక ప్రజలు ఈనెల 31 వరకు ఆస్తి పన్ను చెల్లిస్తే, వడ్డీలో 90% రాయితీని పొందొచ్చని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు రాష్ట్రంలోని అన్ని పట్టణ, మున్సిపాలిటీ, స్థానిక సంస్థలలో వన్ టైం సెటిల్మెంట్ (ఓటీఎస్) క్రింద ఆస్తి పన్ను వడ్డీ బకాయిలలో 90% రాయితీని కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ అవకాశాన్ని మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. జల్ పల్లి పురపాలక ప్రజలు ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించడం ద్వారా, వార్డులో గల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకొని, మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు సాగించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ ప్రతి వార్డులో బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు, సహాయక సిబ్బంది అందుబాటులో ఉన్నారని 2024- 25 వరకు బకాయిలు ఉన్న ఇంటి యజమానులు ఈనెల 31 వరకు పన్నులు చెల్లించి, జల్ పల్లి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు వడ్డీతో ఇప్పటికే చెల్లించిన సదరు ఇంటి యజమానులకు, చెల్లించిన వడ్డీలో 90% వడ్డీని వచ్చే 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తి పన్నులో సర్దుబాటు అవుతుందని కమిషనర్ మున్సిపల్ ప్రజలకు సూచించారు.



## ఉగాదిని పురస్కరించుకొని

# సన్నబియ్యం పంపిణీకి సన్నద్ధం కావాలి

- పండుగకు ముందే పంపిణీ పూర్తి చేయండి
- అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి ఆదేశాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 27)ః ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీని సవ ంర్థ వ ంత ంగా నిర్వహించాలంటూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (పౌరసరఫరాలు) డి. విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణబాయి, గోదాం ఇన్‌చార్జ్‌లు, స్టేజి 1 అండ్ 2 కాంట్రాక్టర్లు, రేషన్ డీలర్లు, హమాలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఇచ్చిన ముఖ్య **ఆదేశాలు ఈ విధంగా ఉన్నాయి:**

1. సకాలంలో సరఫరా: స్టేజి?2 ట్రాన్స్‌పోర్ట్ ద్వారా గోదాముల నుంచి బియ్యాన్ని వెంటనే రేషన్ షాపులకు తరలించాలని ఇన్‌చార్జ్‌లకు ఆదేశాలు జారీచేశారు.
2. అదనపు వాహనాలు వినియోగం: సరఫరా మరింత వేగవంతం చేసేందుకు



ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు అదనపు వాహనాలు ఏర్పాటు చేయాలని సూచించారు.
3. తూకం లోపం లేకుండా సరఫరా: లబ్ధిదారులకు ఖచ్చితంగా తూకం ప్రకారం బియ్యం అందేలా రేషన్ డీలర్లు చర్యలు తీసుకోవాలన్నారు.
4. హమాలీల సమయపాలన: ఈ నెల 30వ తేదీ లోపు షాపులకు బియ్యం చేరేలా హమాలీలు సమయపాలన పాటించాలన్నారు.
5. అవకతవకలపై కఠిన చర్యలు: పంపిణీ ప్రక్రియలో అవకతవకలు చోటుచేసుకుంటే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంపిణీ పూర్తయ్యేలా అన్ని విభాగాలూ సమన్వయంతో చురుగ్గా పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# కుట్టు మిషన్‌లో మహిళలు నైపుణ్యాన్ని పొందాలి

- చిలుకూరు ఎస్బిఐ డైరెక్టర్ రమేష్



కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి హాజరైన మహిళలు

**కోటపల్లి మేజర్ న్యూస్ మార్చి 27:** ఉచిత కుట్టు మిషన్ శిక్షణను మహిళలు పక్కగా నేర్చుకోవాలని ఎస్బిఐ చిలుకూరు డైరెక్టర్ రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బార్వాద్ రైతు వేదికలో చిలుకూరు ఎస్బిఐ వారి సౌజన్యంతో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కోటపల్లి ఏటీఎం శివయ్య అధ్యక్ష తన మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్బిఐ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ... మన గ్రామంలో మనకు అత్యంత దగ్గరగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషమని, శిక్షణలో పాల్గొంటున్న ప్రతి మహిళకు ఒక పుట భోజనం కూడా పెట్టడం అభినందనీయమని అన్నారు. ఉచిత శిక్షణ మహిళలకు ఎంతో లాభదాయకమని, అందుకు ప్రతి ఒక్కరూ పక్కాగా కుట్టు మిషన్ శిక్షణ పొందాలని, శిక్షణ అనంతరం మిషన్ నేర్చుకున్న మహిళలకు రూ. 10వేల నుంచి అంతకుపైగా ఎంత పెద్ద యూనిట్ నెలకోల్పాలన్నా కూడా కోటపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నుంచి రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క మహిళా ఏదో ఒక నైపుణ్యాన్ని కలిగి ఉండి స్వతహాగా ఎదడం అనేది చాలా ముఖ్యమని అందుకు ప్రతి ఒక్క మహిళా కుట్టు మిషన్ శిక్షణను పూర్తి స్థాయిలో నేర్చుకొని స్వంతంగా ఉపాధి పొందుతూ



కుటుంబంలో.. సమాజంలో మంచి వ్యాపారులుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. బార్వాద్ రైతు వేదికలో 35 మందికి నెలరోజులపాటు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ అనేది ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, శిక్షణ నిపుణులచే శిక్షణను ఇప్పించడం జరుగు తుందని, ప్రతి ఒక్కరూ కుట్టూ మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షురాలు నిర్మల, శశికళ, సీసీలు గణేష్, సునీత, వివోఏలు నాగిరెడ్డి, మల్లయ్య, గోపాల్, జ్యోతి, మల్లయ్య,నర్సింలు, డిఆర్డిఏ నుండి హాజరయ్యారు.

**మహిళల సాధికారతే ప్రభుత్వం లక్ష్యం: ఏపిఎం శివయ్య**



మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి వారి ప్రగతికి బాటలు వేస్తుంది. బార్వాద్ రైతు వేదికలో 35 మంది మహిళలకు నెల రోజులపాటు ఉచిత శిక్షణను ఇప్పించడంతోపాటు గుర్తింపు పత్రాలను అందించి బ్యాంకు ద్వారా రుణాలను కూడా అందించి మహిళలు తమ కాళ్ళపై తాము స్వతహాగా ఎదిగేలా కృషి చేస్తున్నాము. మండలంలో ఇదివరకు 4, 5 బ్యాచీలు పూర్తి చేసుకున్నామని అన్నారు.

# కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి కళ్యాణం

- పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 27)ః మూడు చింతలపల్లి మండలం కేశ వరం గ్రామంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మనపల్లి నరసింహులు వారి నివాసంలో గురువారం కన్నుల పండగ గా శ్రీశ్రీశ్రీ మల్లన్న కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మేడ్చల్ నియోజక వర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై కళ్యాణం తిలకించి, తీర్థప్రసా దాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాలేష్, మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి, నాయకులు బండి జగన్నాథం, వంగ లక్ష్మారెడ్డి, తుంకి రమేష్, గడ్డం రమేష్, వంగ వెంకటరమణారెడ్డి, జేర్రి పోతుల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



వజ్రేష్ యాదవను సన్మానిస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రం కృషి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు
- టెలికం అడ్వైజరి కమిటీ మెంబర్ ఘణపురం వెంకటయ్య గౌడ్
- ఘనపూర్‌లో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిధుల నుండి సిసి రోడ్ పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న బిజెపి నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 27):** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఘణపురం వెంకటయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఘనపూర్ లో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిధుల ద్వారా సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కాటన్ పల్లి అంజిలయ్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్, పిఎస్పిఎస్ వ్యవస్థాపకులు రాఘవేందర్ గౌడ్, బూత్ అధ్యక్షులు ఆంజనేయులు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు చలివేంద్రం మాహేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్, నాయకులు రాంచంద్రయ్య, ప్రభు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## 1లక్ష 65వేలు పలికిన తైబజార్ వేలం



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 27): కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం 2025-26 ఆర్థిక సంవత్సరానికి తై బజార్ వేలాన్ని ఎంపీడీవో, ప్రత్యేక అధికారి ఎం పీడీవో రామకృష్ణ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ తైబజార్ వేలాన్ని కిన్నెర కిష్టయ్య రూ. 1లక్ష 65వేల రూపాయలకు తైబజార్ వేలాన్ని దక్కించు కున్నాడు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ భూపాల్ రావు, మాజీ సర్పంచ్ సారా శీను, పెంటయ్య పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ మేయర్ అమర్ సింగ్...



మేడిపల్లి మేజర్ న్యూస్ మార్చ్ 27: పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 15, 19 డివిజన్లలో సీసీ రోడ్ పనులను గురువారం ఉదయం మాజీ మేయర్ అమర్ సింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ సీసీ రోడ్డు అభివృద్ధి పనుల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, ప్రజల సౌకర్యం కోసం చేపడుతున్న అభివృద్ధి కార్య క్రమాలను కొనియాడారు. కాలనీవాసులుకు ఈ పనులను వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ కార్పొరేటర్లు సుభాష్ నాయక్, బండారి మం జుల రవీందర్, సీనియర్ నాయకులు అలువాల దేవేందర్ గౌడ్, ఎ. మహేం దర్, రాంరెడ్డి, ప్రశాంత్, కాలనీ వాసులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల వైఓసి సేవలు చిరస్మరనీయం : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




విద్యార్థులు చేస్తున్న యాక్టివిటీస్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 27): ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల బోధన గావించి, పిల్లలు ఆంగ్లంలో ధారాళంగా మాట్లాడటం హర్షించదగిన విషయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము కలెక్టరేట్ సమావేశము హాలు నందు జరిగిన యంగ్ ఓరేటర్స్ క్లబ్ మరియు బొస్చ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యా కదంబం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో ఏర్పాటుచేసిన వైఓసి యంగ్ ఓటర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్నటువంటి ఉన్నటువంటి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ బోధించడం జరిగిందని, ఇంగ్లీష్‌కు సంబంధించి విద్యార్థులు దారాళంగా ఇంగ్లీషు మాట్లాడడానికి ఉపాధ్యాయులు వివిధ రకాల కృత్యాలు మరియు యాక్టివిటీస్ ద్వారా ఇంగ్లీష్ నేర్పించడం జరిగిందని, ఇంగ్లీష్ మాట్లాడడానికి ఉపాధ్యాయులు బోధన జరిపించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వై ఓ సి చేస్తున్నటువంటి సేవలు కొనియాడారు. అదేవిధంగా వైఓసి క్లబ్ ద్వారా పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఇంగ్లీష్ పట్ల మరింత శ్రద్ధను చూపిస్తూ పిల్లలకు ఇంగ్లీషు భాష పట్ల ఆసక్తిని కలిగించేలా భోధించాలని సూచించారు. విద్యార్థులు మాతృభాషతో పాటు ఇంగ్లీష్ భాషను కూడా కచ్చితంగా నేర్చుకుని ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నాటికను తిలకించి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాదికారి రేణుక దేవి ,మరియు వై ఓ సి సభ్యులు, డిఆర్పీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# మైసిగండి ఆలయహుండీ ఆదాయం రూ. 12,01,567లు

### హుండీ లెక్కింపులో అధికారులు, ఆలయ అర్చక, ఉద్యోగులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 27): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మదేవత, శివాలయ, రామాలయ హుండి లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలత, ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళీపంతూల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయశాఖ రంగారెడ్డి జిల్లా సహాయ కమీషనర్ శేఖర్ హాజరై హుండీ లెక్కింపును పర్యవేక్షించారు. ఈసందర్భంగా అమ్మవారి ఆలయ హుండికి గడిచిన 60రోజులకు గాను భక్తుల నుండి 12లక్షల ఒకవెయ్యి 567 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వాహణా ధికారిణి స్నేహలత, ఫౌండర్‌ట్రస్టీ లక్ష్మిసిరోళీంతూలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భాస్కర్, అరుణ్, ఉప ప్రధాన అర్చకులు మాదారం యాదగిరిగౌడ్, ఆలయ ఉద్యోగులు బి. చంద్రయ్య, క్రిష్ణ, రాములు, శ్రీనివాస్ , శ్రీనివాసులు, పత్యనాయక్, హర్షవర్ధన్, అన్నపూర్ణ సేవాట్రస్ట్, కడ్తాల్ కెనరా బ్యాంకు సిబ్బంది లక్ష్మి నారాయణ, పోలీస్ సిబ్బంది , భక్తులు తదితరులు పాల్గొన్నారు .

### ఇటుక బట్టి... నిబంధనలు కట్టిపెట్టి

# బరితెగించి వ్యాపారం...

- అసైన్డ్ భూముల్లో యథేచ్ఛగా ఇటుక భట్టిల నిర్వహణ
- దాడులకు బెదరరు, అక్రమ దందా ఆపరు
- వలస కూలీల పిల్లలతో వెట్టి చాకిరి. బట్టీల్లో బాల్యం బుగ్గిపాలు
- వేల యూనిట్లు విద్యుత్ దుర్వినియోగం, పర్యావరణాన్ని పాడు చేస్తున్న పట్టించుకోని వైనం
- లక్షల టన్నుల కట్టే కాల్చివేత
- చర్యలు చేపట్టడంలో అటవీశాఖ విఫలం
- అమ్యామ్యాలపై ప్రేమ పట్టించుకోని సంబంధిత అధికారులు



ఇటుక తయారీకి వేల యూనిట్ల కరెంటును అక్రమంగా ఆడుకుంటున్న వైనం



ఇటుక బట్టీలలో మగ్గిపోతున్న వలస కూలీల పిల్లలు



అనుమతులు లేని ఇటుక బట్టీలలో కలప దుర్వినియోగం

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 27):** కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో ధనార్జనే ధ్యేయంగా కొందరు అక్రమ వ్యాపారులు తెగిస్తున్నారు.. అధికారులు, అండదండలతో నిబంధనలను తుంగలో తొక్కుతూ పంటలు పండించాల్సిన భూముల్లో ఇటుక వ్యాపారం యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కుతూ అందినకాడికి దోచేస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో ఇటుక బట్టీల వ్యాపారం చేస్తూ.. ఎలాంటి నిబంధనలు పాటించని అక్రమార్కులకు పట్టించుకోవలసిన అధికార యంత్రాంగం ప్రోత్సాహం చేస్తున్నారని ఇటుక బట్టీల వ్యాపారులతో ప్రత్యేక ఒప్పందం పెట్టుకున్నారు అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సంబంధిత పంచాయతీకి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు. అంతేకాకుండా నిబంధనలను కాలరాస్తూ ఆయా విభాగాల అధిరులను అంగట్లో సరుకుల్లాగా కొనుగోళ్లు చేస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు. రెవెన్యూ, పంచాయతీ, విద్యుత్, మైనింగ్, పొల్యూషన్ కంట్రోలు బోర్డ్, కార్మిక శాఖ అధికారులకు సైతం నెలనెల వారిగా మామూళ్లు అందుతున్నాయన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకం అక్రమార్కులకు అంగట్లో సరుకులా మారింది. సీజన్ మొత్తానికి వేల యూనిట్ల విద్యుత్తు నిబంధనలకు విరుద్ధంగా నిరుపయోగం చేసిన కరెంటు అధికారులు వారిపై కన్నెత్తి చూడడం లేదు. ఇటుక బట్టీలకు కావలసిన మట్టిని చెరువుల నుండి, కుంటల నుండి వ్యవసాయ పొలాల నుండి, ఇబ్బడి ముప్పడిగా తవ్వకాలు సాగిస్తున్న రెవెన్యూ అధికారులు మైనింగ్ అధికారుల అడ్రస్ లేకుండా పోతుందని, అక్రమ మైనింగ్ ను అరికట్టే నాధుడు కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. చేతుల్లో పాఠ్య పుస్తకాలు పలక బలపం పట్టుకొనాల్సిన చిన్నారులు ఇటుక బట్టీలలో బాల్యం బుగ్గిపాలవుతోంది. ఇటుక బట్టీలను కాల్చేందుకు వ్యవసాయ పొలాల నుండి అడవుల నుండి అక్రమ కలప తరలిస్తూ లక్షల టన్నులకొద్దీ బూడిదవుతున్న సంబంధిత శాఖ అధికారులకు చలనం లేకుండా పోయిందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ దందాలకు అడ్డుకట్ట వేయకపోతే అన్ని విధాలా నష్టం జరిగే అవకాశం ఉందని ప్రజలు సూచిస్తున్నారు.

# బార్ అసోసియేషన్ నూతన కమిటీ





నూతన కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 27) : చేవెళ్ల బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం చేవెళ్ల సివిల్ జడ్జీ కోర్టు ఆవరణలోని బార్ ఆసోసియేషన్ కార్యాలయంలో జరిగాయి. చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా జి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్‌గౌడ్, క్రీడా,సంస్కృతిక కార్యదర్శిగా ఏ.ప్రభాకర్‌రెడ్డి, ట్రెజరర్‌గా వి.రవీందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా అధ్యక్షులు జి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.... న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కమిటీ సభ్యుల సహకారంతో బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఎన్నికైన నూతన కమిటీ అధ్యక్షకార్యదర్శిలతో పాటు కమిటీ సభ్యులను శాలువలు, పూలమాలలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు ఉన్నారు.

# ప్రమాదవశాత్తు కారు దగ్ధం



ప్రమాదవశాత్తు కారు దగ్ధం

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 27) : ప్రమాదవశాత్తు కారులో నుంచి మంటలు రావడంతో కారు పూర్తిగా దగ్ధమైన సంఘటన గురువారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....చేవెళ్ల మండలం కేసారం గ్రామానికి చెందిన కల్వగూడెం రాజశేఖర్‌రెడ్డి టీఎస్ 07 జేజే 3335 స్కోడా కారులో మధ్యాహ్నం 12గంటల సమయంలో కేసారం నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా కందవాడ గేట్ సమీపంలో రాగానే కారు డాష్ బోర్డు నుంచి మంటలు రావడంతో రాజశేఖర్‌రెడ్డి భయాందోళనకు గురై కారును రోడ్డు పక్క ఆపాడు. వెంటనే ఫైర్ ఇంజన్‌కు ఫోన్ చేశాడు. అప్పటికే తన కారు మొత్తం మంటలతో చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైంది. కారులో ప్రయాణిస్తున్న రాజశేఖర్‌రెడ్డికి ఎలాంటి ఆపాయం జరగలేదు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# దామరిగిద్దలో 6వ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 27) :
చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామంలో 6వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఈనెల 29,30వ తేదీల్లో నిర్వహించనున్నట్లు వాలీబాల్ నిర్వాహకులు తెలిపారు. వాలీబాల్ పోటీలకు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకుని ఆయా టీమ్ వివరాలను తెలియజేయాలన్నారు. రూరల్ విభాగంలో మొదటి బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ.10వేలు, అదేవిధంగా ఓపెల్–టూ ఆల్ విభాగంలో మొదటి బహుమతి రూ.50వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలు, తృతీయ బహుమతి రూ.20వేలు విజేతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. రూరల్‌విభాగంలోని క్రీడాకారులు ఆధార్ కార్డు అందజేయాలని, స్వంత గ్రామం నుండే ఆడాలన్నారు. ప్రతి ఒక్కరు నియమనిబంధనలు పాటించి వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. టోర్నమెంట్ వివరాల కోసం 7680988771, 9032113340, 9550164093, 8074063420 లకు సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ పశు వైద్యశాలలో ప్రభుత్వ


# మెడిసిన్ లేకపోవడం ఆందోళనకరం

- వైద్యశాలలో స్టాక్ రిజిస్టర్స్, మెయింటెనెన్స్ రిజిస్టర్స్ లేదనడం ఎంతవరకు సమంజసం
- మెడిసిన్ పక్కదారి పట్టడంతో పశువులకు వైద్యం అందడం లేదని రైతుల ఆందోళన





ప్రభుత్వ మెడిసిన్ ప్రైవేటు వ్యక్తుల దగ్గర

చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 27)ః చౌడాపూర్ మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాలలో ప్రభుత్వ డాక్టర్ లేకపోవడమే కాకుండా ఇన్చార్జి డాక్టర్ ఉన్న తాను 5 మండలాలు నాకు కేటాయిస్తే నేను ఏ వైద్యశాలలో విధులు నిర్వహించాలని రైతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైద్యం అందించకుండా తాను ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నాడని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా తన చేతి కింద వైద్యం రాని డాక్టర్లను పెట్టుకుని వారిచే వైద్యం చేయిస్తూ వైద్యం వికటించి పశువులు మరణిస్తున్నాయని,లక్షల రూపాయల్లో నష్టపోతున్నామని రైతులు బాధపడుతున్నారు.పశు వైద్యశాలలో పశువులకు సంబంధించిన ఎలాంటి ప్రభుత్వ మెడిసిన్ లేకుండా ఖాళీ డబ్బాలు దర్శనమిస్తున్నాయని ప్రైవేటు వైద్యుల దగ్గర గవర్నమెంట్ మెడిసిన్ ఉండడం అదే మెడిసిన్ పశువులకు అందించి వేల రూపాయలు దండుకుంటున్న ప్రైవేటు వైద్యులు అంటూ వారి యొక్క బాధను విచారా పరుస్తున్నారు. సమయపాలన పాటించకుండా తాను ఇష్టానుసారంగా వచ్చి ఇక్కడ ఉన్న అక్కడ ఉన్న మీరు ఎవరు నన్ను అడగడానికి అని రైతులపై మండిపడుతూ డాక్టర్ విధులకు హాజరు కాకుండా పశువులకు వైద్యం అందించకుండా అంతా నా ఇష్టమే అంటూ ప్రవర్తిస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి తనపై తగిన చర్యలు తీసుకొని మాకు న్యాయం జరిగేలా చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.




మందులు



పాడి రైతు చంద్రకాంత్ రెడ్డి ప్రైవేటు వ్యక్తిని ప్రశ్నిస్తున్న దృశ్యం

# అటవీ శాఖ భూముల సమస్యలను పరిష్కరించాలి

- శాసన మండలిలో సాగిన స్పెషల్ మెన్షన్
- ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 27)ః వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, తాండూరు, నియోజకవర్గం ప్రాంతాలలో ని అటవీ ప్రాంతాల గిరిజనులు, ఇతర రైతుల భూముల సమస్య లను పరిష్కరించాలని ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు శాసన మండలిలో గురువారం నాడు జరిగిన స్పెషల్ మెన్షన్ అంశాల పై పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడారు వికారాబాద్ తో పాటు తాండూరు సెగ్మెంట్‌లోని బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, తదితర ప్రాంతాలలో ని రైతులు దాదాపుగా ఇరవై, మూపై, ఏళ్ల నుండి భూములను సాగు చేసుకుంటున్నారు అని ఐతే వీరి భూములను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు అని పట్నం అన్నారు గతంలో తాము పరిస్కారం



కోసం ప్రయత్నించాము అని ప్రస్తుతం అపరిష్కరంగా ఉన్న సమస్య ను పరిస్కారం కోసం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ కృషి చేయాలి అని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. రైతు లకు ఇబ్బందులు తొలిగేలా భూమిపై యాజమాన్యం హక్కులను కల్పించాలి అని ఆయన అన్నారు. ప్రతి సరి అటవీ శాఖ అధికారులు రైతు లకు అడ్డు రావడం, వీరు అడ్డు పడడం తో ఇబ్బందులు వస్తున్నాయి అని పట్నం పేర్కొన్నారు. సమస్య పరిస్కారం దిశగా చర్యలు చేపట్టాలి అని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# తై బజార్ వేలంను నిలిపి వేయండి...

- చిరు వ్యాపారులను ఆదుకోండి
- కమీషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన మాజి మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ మార్చి27: తై బజార్ వేలంను నిలిపి వేసి చిరు వ్యాపారులను ఆదుకోవాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజి మేయర్ జక్క వెంకట్ రెడ్డి కోరారు.గురువారం నగర కమీషనర్ త్రిలేశ్వర్ రావును కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్నమైన వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధిని సాగిస్తున్న వారు ఆర్దికంగా బలోపేతం కాగలరనే మానవతాధృకృధంతో తైబజారు రుసుము వసూలు చేయకూడదని గత పాలకవర్గం తీర్మానించింది.ఈ నిర్ణయం పట్ల చిన్న వ్యాపారులు ప్రజానీకం ఆనందం వ్యక్తం చేశారు.గతంలో వేలం దక్కించుకున్న వ్యక్తులు నిర్దేశిత రుసుము కంటే అధిక మెత్తంలో వసూళ్ళకు పాల్పడేవారని వాపోయారు.ఇలాంటి దుశ్చర్యలను ఆరికట్టటానికే మా పాలకవర్గం తైబజారు రుసుము వసూలు చేయకూడదని తీర్మానించిందని తెలిపారు.ప్రజలు బలోపేతం అయితేనే కార్పొరేషన్ అభివృద్ధి చెందినట్లు అవుతుందని,వారిని ఆ దిశగా ఆర్దిక



వృద్ధిని మెరుగు పర్చే భాధ్యత మనందరిపై ఉందని అన్నారు.2025-26 సంవత్సర తైబజారు రుసుము వసూలు చేసే బహిరంగ వేలం నిర్వహించకుండా ఆప్రకియను నిలిపివేసి ఇతర మార్గాలను అన్వేషించాలని కోరారు. బహిరంగ వేలం ప్రకియ నిలిపివేత వలన ఎంతోమంది చిన్న వ్యాపారులకు మహిళలకు ఆర్దిక చేయూతతో పాటు వారి ఆర్దిక స్దితి పెరగుతుందని, ఇతర మార్గాల ద్వారా కార్పొరేషన్‌కు ఆదాయం చేకురేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,మధుసూదన్ రెడ్డి,దొంతిరి హరిశంకర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,నిర్మల,ప్రభు, బాలరాజు, వెంకట్,యాసరం శ్రీనివాస్,వెంకట్, పింగళి జోగి రెడ్డి,శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా

# నూతన వస్త్రాల పంపిణీ

- ఆక్సా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా



నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న కమిషనర్ వెంకట గోపాల్

శామీర్‌పేట,మేజర్ న్యూస్, (మార్చి, 27):పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, ఆక్సా వెల్ఫేర్ అసోసియేషన్ తూముకుంట మున్సిపాలిటీ సిబ్బందికి రంజాన్ తోఫా పేరిట నూతన వస్త్రాలను పంపిణీ చేసింది. ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్ గోపాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని బలపరుస్తాయి. నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఇది ఎంతో సహాయపడుతుంది. ముస్లిం యువత విద్యను ఆయుధంగా ఉపయోగించుకొని ఎదగాలని ఆశిస్తున్నాను, అని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అలాగే నిరంతరం సామాజిక సేవలతో ముందుండే ఆక్సా వెల్ఫేర్ అసోసియేషన్‌ను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మహబూబ్ జానీతో పాటు, కమిటీ సభ్యులు మక్బూల్, యూనిస్, మిహినాజ్, ఇమ్రాన్ మెడిక్స్, మహ్మద్ సమీ, మహమ్మద్ భాషా, ఇస్మాయిల్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు శని అమావాస్య



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 29)ః ఎన్క తల గ్రామంలో శనివారం శని అమావాస్య పురస్కరించుకొని శ్రీ శనీశ్వర స్వామి ఆలయంలో సామూహిక తైలాభిషేకాలు పూజలుజర గనున్నట్లు ఆలయ అధికారి నరేందర్ తెలిపారు. శని అమావాస్యనాడు శ్రీ శనీశ్వర స్వామికి ఇష్టమైన నల్లని వస్త్రం నల్లనువ్వుల నూనెతొ తైలాభిషేకం చేసుకొని నల్లని వస్త్రం నల్లనువ్వుల నూనె సమర్పించి స్వామివారి అనుగ్రహం పొందగలరని ఈ ఓ తెలిపారు. శని అమావాస్యపురస్కరించుకొని తేదీ 29 మీన రాశిలోకి శని ప్రవేశిస్తున్నాడు. ఈ మార్పు కర్ణాటక మరియు మీ న మేషరాశి లను ఏలినాటి శని అలాగే కర్కాటక మరియు ధనరాశులకు అష్టమ అర్ధస్తమ శని దోషాలను కలిగిస్తుంది కానీ ఎవరు భయపడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే శని పీడించేగ్రహం కాదు మనల్ని క్రమశిక్షణలో పెట్టే గ్రహం మన కర్మ తగిన పలాన్ని మనకు ఇస్తాడు భక్తులు ప్రత్యేక తైలాభిషేకాలు జరిపించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని వారు తెలిపారు. వచ్చే భక్తులకు ఆలయ కమిటీ అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

- సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి వి.జ్యోతి



విద్యార్థులు రక్తదానం చేస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 27) : ఆరోగ్యవంతులు ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, ప్రాణదాతలు కావాలని సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి వి.జ్యోతి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల పరిధిలోని సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో పివి నర్సింహా చారిటబుల్ ట్రస్టు, బ్లడ్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ నిత్యం రోడ్డు ప్రమాధాలతో, ఇతర కారణాలతో హస్పత్రిలో చేరే వారికి రక్తం సకాలంలో అందినప్పుడే ప్రాణాపయా ల నుండి బయట పడగలరని గుర్తు చేశారు. ఒకరి రక్త దానం మరొక్కరికి ప్రాణ దానంమని ప్రతి ఒక్కరు అపోహలు వీడి రక్తదానం చేయాలని అన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దొంతి నవీన్ మాట్లాడుతూ 207 మంది విద్యార్థులు రక్త దానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, పార్మసి ప్రిన్సిపాల్ రంగయ్య, క్యాంపస్ ఇన్‌చార్జ్ నల్ల అజయ్ కుమార్, ఏఓ మహేశ్వర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్నులపై 90 శాతం వడ్డీ మాఫీ

- సద్వినియోగం చేసుకోండి
- కమిషనర్ వెంకట్ గోపాల్



అవగాహన కల్పిస్తున్న కమిషనర్ వెంకట గోపాల్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 27):

తూముకుంట మున్సిపాలిటీలో పేరుకుపోయిన ఆస్తి పన్నులపై 90 శాతం వడ్డీ మాఫీని అమలు చేస్తామని మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకట్ గోపాల్ తెలిపారు. గురువారం మున్సిపాలిటీలో జరిగిన అవగాహన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ... వన్ టైం సెటిల్మెంట్ (ఓటీఎస్) పథకం ద్వారా పన్ను బకాయిలను క్లియర్ చేసుకునే వారికి ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. పన్ను బకాయిలపై కేవలం 10శాతం మాత్రమే చెల్లిస్తే సరిపోతుందనీ, మిగిలిన 90 శాతం వడ్డీని మాఫీ చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ గృహధారులు, వాణిజ్య సముదాయాల యజమానులు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రేణుక, మున్సిపల్ సిబ్బంది భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహ వికాస్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

- యూత్ కాంగ్రెస్ నాయకులు గుండేపల్లి ఆంజనేయులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 27): రాజీవ్ గృహ వికాస్ పథకాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు కొడంగల్ గుండెపల్లి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు నాలుగు లక్షల ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. దీనిలో 60శాతం నుండి 80 శాతం వరకు సబ్సిడీ లభిస్తుందన్నారు. దరఖాస్తుకు కావలిసిన వివరాలు ఆధార్ కుల ధ్రువీకరణ పత్రాలు పాన్ కార్డు ఫోటో లబ్ధిదారిని ఫోన్ నెంబర్ బ్యాంకు బుక్ తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. రేషన్ కార్డులోని సభ్యులలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుంది అని తెలిపారు. ఈ అవకాశం ఏప్రిల్ 5 వరకు మీ దగ్గర ఉన్న మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రగతి పథంలో గ్రామాలు

- సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ పాపిరెడ్డి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం.

పూడూర్ మేజర్ న్యూస్ (మార్చ్ 27):

తెలంగాణ ప్రభుత్వం ప్రగతికి పునాదులు వేస్తుందని మాజీ సర్పంచ్ పాపిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో 4 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు,3 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఏర్పడిన 15 నెలలోనే అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫరీద్ జైపాల్ రెడ్డి, మహేందర్, మోహన్ రెడ్డి, ప్రవీణ్, కాజా, హమీద్, శ్రీకాంత్ రెడ్డి, అక్బర్, మల్లేశం, పోచల్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ పై నుండి పడి వ్యక్తి మృతి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 27): కస్తూర్ పల్లి గ్రామానికి చెందిన బుడగ జంగం గోపాల్ కుప్పగిరి గ్రామంలో దర్గా దగ్గర కందురా చేయడానికి అదే గ్రామానికి చెందిన నందిగామ వెంకటేష్ తండ్రి వెంకటప్పను జిపి ట్రాక్టర్ కు డ్రైవర్ గా తీసుకెళ్లాడాడు. మీదిగిరి కాశప్ప తండ్రి ఆశన్న వయస్సు 50 సంవత్సరాలు డబ్బు కొట్టడానికి తీసుకొని వెళ్ళాడు అదేవిధంగా వారి బంధువులను ట్రాక్టర్ లో ఎక్కించుకొని చంద్రకల్ శివారులో డ్రైవర్ అతివేగంగా నడపడంతో ప్రక్కనే కూసున్న కాశన్న ఎగిరి ట్రాక్టర్ కింద పడడంతో అతని ఛాతి పై నుండి ట్రాలీ ఎక్కిపోవడంతో కాశప్ప అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. భార్య ఆశమ్మ. భర్త కాషప్ప వయస్సు 45 సంవత్సరాలు భార్య తెలిపిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం కొరకు కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతి దేహాన్ని తరలించామని తెలిపారు. మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారని ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు.

# చౌడాపూర్ మండల కేంద్రంలో తై బజార్ వేలం

- తై బజార్ వేలంలో ఎరుకలి నరసింహులు 3 లక్షల 38 వేల రూపాయలకు కైవసం



వేలంపాటలో తైబజార్ దక్కించు కున్న వ్యక్తులకు సన్మానం

చౌడాపూర్ మేజర్ న్యూస్ (మార్చి 27): చౌడాపూర్ మండల కేంద్రంలో తై బజారు, వాటర్ ప్లాంట్‌కు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో చౌడాపూర్ గ్రామస్తులు పాల్గొని ఈ వేలం పాటలో తై బజార్ వేలంలో ఎరుకలి నరసింహులు 3 లక్షల 38 వేల రూపాయలకు వేలంలో పాట పాడి దక్కించుకోవడం జరిగింది. వాటర్ ప్లాంట్ కు 41,000కు అంజనేయులు పాట పాడి తీసుకోవడం జరిగింది. ఈ వేలం పాట కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ - తహసిల్దార్ ప్రభులు, ఏం.పి.డి.ఒ సోమలింగం, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు వేలంపాటలో పాల్గొనడం జరిగింది.

# గుండె పోటుతో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి

- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి చెందడం బాధాకరం
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, దోమ మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి




దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 27):

దోమ మండల కేంద్రనీకి చెందిన ఈ. గోపాల్ గౌడ్ ( 56) గుండె పోటుతో గురువారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికీ లోనయ్యారు. గ్రామంలో పార్టీ కార్యక్రమాలు, ఎలక్షన్స్ ఉన్న ముందుండి అహర్నిశలు పార్టీ కోసం నిరంతరం పాటుపడుతుండే వాడని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆయన మృతదేహానికి నీవాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ రాజిరెడ్డి,మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్, బంగ్లా వెంకటయ్య గౌడ్, బండి సాయిలు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 27 ): మండల పరిధిలోని ఆగిర్యాల గ్రామానికి చెందిన ఏడు మంది లబ్దిదారులకు సిఎమ్ రిలిఫండ్ చెక్కులను షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందజేస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలోరెవెన్యూ అధికారులు తెలిపారు.

# పర్సంటేజీలకు అడ్డాగా మారిన పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయం

- పర్సంటేజీలు ఇస్తేనే ఎంబీ రికార్డు.. లేదంటూ ఫైల్ మూలకే..
- వికారాబాద్‌లో కింది స్థాయి నుండి పెద్ద సారు వరకు చేతులు తడపాల్సిందే..!
- దీంతో గ్రామాలలో నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 27): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెల అభివృద్ధి కోసం విడుదల చేస్తున్న నిధులు చాలా చోట్ల మట్టి పాలు అవుతున్నాయి. ప్రభుత్వ నుండి వచ్చే నిధులు కొందరి కుక్కుర్తి అధికారుల వలన సగం నిధులు మద్యలోనే ఆవిరి అవుతున్నాయి. మిగిలిన సగం నిధులతో గ్రామాలలో తూతూ మంత్రంగా పనులు చేసి కాంట్రాక్టర్లు చేతులు దులుపుకుంటున్నారు. ముఖ్యంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ తీరు జరగడం గమనార్హం. గ్రామాలలో జరిగే పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టేలా చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత. కాని వికారాబాద్‌లో మాత్రం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. కింది స్థాయి నుండి పై స్థాయి అధికారి వరకు చేతులు తడిపితే తప్పా ఫైల్ ముందకు సాగదనే విషయం అందరికి తెలిసిందే. ఈ మద్య కాలంలో గ్రామాలలో నిర్మించిన సీసీ రోడ్ల పరిస్థితి చూస్తే అధికారులు పని తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా వికారాబాద్‌మండల పరిధిలోని బురాన్‌పల్లి గ్రామంలో వేసి రోడ్డు నిదర్శనం. వేసిన నెల రోజులకే రోడ్డు పగుళ్లు రావడంతో గ్రామస్తులు ఆశ్చర్యానికి గురైనారు. ఇతరగ్రామాలలో కూడా నాసిరకంగా వేసి చేతులు దులుపుకోవడంతో ప్రజల నుండి విమర్శలు వెలువెత్తులున్నాయి. దీంతో ప్రజల నుండి కాంట్రాక్టర్‌తో పాటు అధికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు. పర్సంటేజీలపై ఉన్నంత శ్రద్ధ అభివృద్ధి పనులపై లేదని ప్రజలు మండిపడుతున్నారు.



పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ శాఖ కార్యాలయం.

**పెద్ద సారుకు పర్సంటేజ్ ఇవ్వాల్సిందే..!**

వికారాబాద్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలోనే బహిరంగంగా పర్సంటేజ్‌లు తీసుకోవడం తీవ్ర విమర్శలు తావిస్తుంది. వికారాబాద్‌లో చిన్న స్థాయి నుండి పెద్ద సారు వరకు పర్సంటేజ్‌లు ఇవ్వాల్సిందే లేదంటే ఫైల్ ముందుకు సాగదు. దీంతో కాంట్రాక్టర్లు అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తునారు. ముఖ్యంగా ఈ కార్యాలయంలో పెద్ద సారు వ్యవహరించే తీరు విమర్శలకు దారి తీస్తుంది. పనుల నాణ్యత ప్రమానాలు పాటించకున్నా అతనికి మాత్రం పర్సంటేజ్‌లు ఇస్తే చాలు పనులు నాసిరకంగా చేసినా ఫైల్ ముందుకు కదులుతుందనే విమర్శలు తనపై ఉన్నాయి. అదేవిధంగా కాంట్రాక్టర్లకు చేసిన పనులకు బిల్లు రావాలంటే కనీసం 10 శాతం అధికారులకే ముట్ట చెప్పాలని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.